# రోడ్డు ప్రమాదాల నివారణ ఆర్ ఆర్ ఆర్ రోడ్డు మరమ్మతులు

- పంచాయతి రాజ్ రోడ్డు గ్రామాల మధ్య నుంచి వెళ్లే 109 గ్రామాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులు
- రోడ్డు సేఫ్టీ వింగ్
- పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన
- బావిని పూడిపించి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

వివరాలు 5లో..






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం10 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10


# మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ..

# ఎన్నికలు..!





- ఆ తర్వాత సర్పంచ్ ఎలక్షన్స్
- 15 తర్వాత 'స్థానిక ఎన్నికల షెడ్యూల్!!
- ఏర్పాట్లలో ఈసీ, జిల్లాల అధికారులు
- ఫ్రీ సింబల్స్ ను ప్రకటించిన ఎలక్షన్ కమిషన్
- ఈనెల 10లోగా రిటర్నింగ్ అధికారుల నియామకం
- 15లోగా పోలింగ్ కేంద్రాలు ఫైనల్

*నిడమనూరు, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):* రాష్ట్రంలో మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలు జరగనున్నాయి. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి ఈ నెల 15 తర్వాత ఎన్నికల నగారా మోగనున్నది. అందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, పంచాయతీరాజ్? శాఖ, పోలీసు యంత్రాంగం, రెవెన్యూ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. పోలింగ్? కేంద్రాలు ఖరారు చేయడం, పార్టీలకు గుర్తులు, ఇండిపెండెంట్? అభ్యర్థుల గుర్తులు, ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్? ఆఫీసర్లను ఖరారు చేయడం, వారికి శిక్షణ ఇవ్వడం అన్నింటికి సంబంధించిన ఆదేశాలు చకచకా జారీ అయ్యాయి. ఈ నెల మూడో వారంలోపు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే విధంగా ఏర్పాట్లు

2లో..

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- సర్వేల్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి 92 వ వార్షికోత్సవ జాతర
- జాతర సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, డాన్సుల పోటీలు

వివరాలు 8లో..



## తెలంగాణ రాష్ట్రంలో వ్యవస్థ మొత్తం సర్వనాశనం

- కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలి?
- 60 లక్షల మందిని చంపేశారా.?
- పదవి విరమణ వయసు 64 కు పెంచితే ఎలా?
- బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే
- విద్యావ్యవస్థ అర్బన్ నక్సల్ చేతికి పోయింది
- పెన్ను ద్వారా రాజ్యాధికారం రావాలని మేము కోరుకుంటున్నాం
- కాంగ్రెస్ ప్రభుత్వం పెన్ను ద్వారానా, గన్ను ద్వారానా పాలించేది చెప్పాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది మేమే
- కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలని సర్వ నాశనమయ్యాయని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజల కోసం, ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది తామేనని అలాంటప్పుడు కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే

వివరాలు 6లో..

# మొదట ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలు!

**-ఆ తర్వాత సర్పంచ్ ఎలక్షన్స్**

**-15 తర్వాత 'స్థానిక ఎన్నికల షెడ్యూల్!!**

**-ఏర్పాట్లలో ఈసీ, జిల్లాల అధికారులు**

**-ఫ్రీ సింబల్స్‌ను ప్రకటించిన ఎలక్షన్ కమిషన్**

**-ఈనెల 10లోగా రిటర్నింగ్ అధికారుల నియామకం**

**-15లోగా పోలింగ్ కేంద్రాలు ఫైనల్**



**నిడమనూరు, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలు జరగనున్నాయి. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి ఈ నెల 15 తర్వాత ఎన్నికల నగారా మోగనున్నది. అందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, పంచాయతీరాజ్?శాఖ, పోలీసు యంత్రాంగం, రెవెన్యూ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. పోలింగ్? కేంద్రాలు ఖరారు చేయడం, పార్టీలకు గుర్తులు, ఇండిపెండెంట్?అభ్యర్థుల గుర్తులు, ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్?ఆఫీసర్లను ఖరారు చేయడం, వారికి శిక్షణ ఇవ్వడం అన్నింటికి సంబంధించిన ఆదేశాలు చకచకా జారీ అయ్యాయి. ఈ నెల మూడో వారంలోపు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**-ఫ్రీ సింబల్స్ ప్రకటన**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఫ్రీ సింబల్స్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ, ప్రాంతీయ పార్టీల సింబల్స్‌తో పాటుగా మరో 30 ఫ్రీ సింబల్స్‌ను కేటాయించింది.
ఇండిపెండెంట్‌గా పోటీ చేసే వారు ఈ గుర్తుల్లో వేటినైనా ఎంపిక చేసుకోవచ్చు. ఒకే గుర్తును ఇద్దరు ఎంపిక చేసుకుంటే డ్రా విధానంలో ఎంపిక చేస్తారు. కాంగ్రెస్‌కు (చేయి గుర్తు), బీజేపీ (కమలం పువ్వు), ఆమ్ ఆద్మీ(చీపురు), సీపీఎం (సుత్తి కొడవలి నక్షత్రం) పార్టీలు గుర్తింపు పొందిన కేటగిరిలో ఉండగా.. ఎంఐఎంకు పతంగి, బీఆర్ఎస్‌కు కారు, టీడీపీకి సైకిల్, వైఎస్ఆర్?సీపీకి ఫ్యాన్?గుర్తులు కేటాయించారు. రిజిస్టర్డ్?పార్టీల గుర్తుల్లో జనసేకు గాజు గ్లాసు, సీపీఐకి కంకి కొడవలి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్?పార్టీకి సింహం గుర్తులు ఉన్నాయి. రాష్ట్రంలో రిజిస్టర్డ్?పార్టీలుగా నమోదు అయి సింబల్?కేటాయించని పార్టీలు 66 ఉన్నాయి.

**-ఫ్రీ సింబల్స్ ఇవే...**

ఎయిర్ కండిషనర్, ఆపిల్, పండ్ల బుట్ట, బెల్ట్, బైనాక్యులర్స్, కెమెరా, క్యారమ్?బోర్డు, చపాతీ రోలర్, కోటు, ఫుట్‌బాల్ ఆటగాడు ఇలా మొత్తం 30 ఫ్రీ సింబల్స్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది.

**-15లోపు ఆరోవోలకు శిక్షణ..**

ఎన్నికల నిర్వహణలో కీలకమైన రిటర్నింగ్?అధికారులు, పోలింగ్?సిబ్బందిని ఈనెల 10వ తేదీలోపు ఖరారు చేయాలని ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. వీరికి శిక్షణ ఇచ్చేందుకు టీవోటీ(ట్రైనర్స్?ఆఫ్?ట్రైనీస్)లు, మాస్టర్?ట్రైనీస్?లకు శిక్షణ పూర్తి చేసింది. జిల్లాల్లోని రిటర్నింగ్ అధికారులకు వీరు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత అసిస్టెంట్?రిటర్నింగ్?అధికారులకు ట్రైనింగ్ ఇస్తారు. ఈ నెల 12లోపు రిటర్నింగ్?అధికారులకు, 15 లోపు పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

**-15లోపు పోలింగ్ కేంద్రాలు ఫైనల్..**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిలో భాగంగా ఈ నెల 15 కల్లా పోలింగ్?కేంద్రాల తుది జాబితాను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు పోలింగ్?కేంద్రాల ఖరారుకు సంబంధించిన షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేసింది. పోలింగ్?కేంద్రాల జాబితాను స్వయంగా మండల స్థాయి అధికారులు పరిశీలించి ఆ భవనాలు ఎన్నికల నిర్వహణకు అనువుగా ఉంటాయో లేదో పరిశీలించాలని సూచించింది. ఆ తర్వాత ముసాయిదా జాబితాను ప్రకటించాలని స్పష్టం చేసింది.

**-పోలింగ్ కేంద్రాల షెడ్యూల్... తేదీ ...**

-పోలింగ్? కేంద్రాల ముసాయిదా ప్రకటన – ఫిబ్రవరి 11–పోలింగ్? కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ – ఎరి 11 నుంచి 13 వరకు–రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం – ఫిబ్రవరి 13పోలింగ్?కేంద్రాలపై అభ్యంతరాలను పరిష్కరించడం – ఫిబ్రవరి 14–పోలింగ్? కేంద్రాలకు కలెక్టర్?ల ఆమోదం –ఫిబ్రవరి 14–పోలింగ్?కేంద్రాల తుది ప్రకటన – ఫిబ్రవరి 15

# రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయించాలి

**విద్యాప్రమాణాల పెంపుకు విద్యా కమిషన్, విద్యా పరిరక్షణ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి**

**బడుగుల సైదులు**


**టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఉపాధ్యక్షులు**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2025– 26 వార్షిక బడ్జెట్లో విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బడుగుల సైదులు అన్నారు. ఆదివారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఇప్పుడున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అభయహస్తం పేరుతో విద్యకు 15% నిధులు బడ్జెట్ కేటాయించి, బడులను పటిష్టం చేసి నాణ్యమైన విద్యను అందించాలి. రాహుల్ గాంధీ కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని రాష్ట్రంలో జోడోయాత్ర సందర్భంగా ప్రకటించారని గుర్తు చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం విద్యకు కేటాయించిన సగటు బడ్జెట్ 6.6% మాత్రమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం గత బడ్జెట్ 2024 –25 లో కూడా విద్య కు కేటాయించింది 7.6% మాత్రమే. ఇది దేశంలో అన్ని రాష్ట్రాలలో విద్యకు కేటాయించిన బడ్జెట్ సగటు 14.7% లో సగం మాత్రమే . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకం, బడిలో పిల్లల నమోదును పెంచడం,మౌలిక సదుపాయాలు కల్పన, పౌష్టికాహారం అందించడం, ఉపాధ్యాయ సమస్యలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారి వేతనాల పెంపు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, ప్రతి పాఠశాలకు ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, స్కావెంజర్ల ఏర్పాటు, క్రీడా ప్రాంగణం, క్రీడా సామాగ్రి, కంప్యూటరీ కరణ, లైబ్రరీ, సైన్స్ ప్రయోగశాలలు, పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పించడానికి రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు నిధులు 15% మేరకు కేటాయించడం ప్రాధాన్యతను గుర్తించి, ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు . రాష్ట్రంలో ప్రైవేటు విద్యను, ఫీజుల దోపిడీని నియంత్రించడం కోసం... విద్యా కమిషన్ , విద్యా పరిరక్షణ కమిటీ సూచించిన మేరకు ఫీజుల రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలి. విద్యా హక్కు చట్టం మేరకు 25 శాతం సీట్లను ప్రైవేటు పాఠశాలలో పేదలకు కేటాయించాలి. విద్యా ప్రమాణాల పెంపుదల పర్యవేక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల ద్వారానే విద్యార్థులకు సంపూర్ణ వికాసం, మానవ వనరుల పెంపుదల లో విద్య కీలకమైనది, పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య నందించినప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో విద్యా పరిస్థితిని గుర్తించి, సమూలమైన మార్పులు చేసి అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా విద్యకు 15% నిధులు కేటాయించాలి అన్నారు.

## ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు నేలమర్రి వెంకటమ్మ భర్త నేలమర్రి ప్రసాద్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామాపురంలో స్వర్గీయ నేలమర్రి ప్రసాద్ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రసాద్ గ్రామంలో పార్టీ పటిష్టతకు, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి కుటుంబా నికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకట రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,గోసుల రాజేష్ మొక్కా బిక్షపతి,దేవభత్తిని రమేష్ ప్రసాద్,దున్నా శ్రీనివాస్,గుజ్జా అంజి,గడ్డం మల్లేష్ యాదవ్,వల్లెపు శ్రీనివాస్,భారీ వెంకన్న, లంజపల్లి సైదులు,కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి...**



**నాంపల్లి,ఫిబ్రవరి,09(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా పోలీస్ శాఖ తరపున మిషన్ పరివర్తన్– యువతేజం కార్యక్రమంలో భాగంగా నాంపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 6 గురువారం నుంచి 8 శనివారం వరకు నిర్వహించినారు. ఈ పోటీలలో విజేతగా నాంపల్లి లోకల్ టీం ప్రథమ స్థానం గెలుచుకోగా, రెండవ స్థానం గట్లమల్లెపల్లి, మూడవ స్థానం ఆదర్శ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ. 5000 ద్వితీయ రూ. 2500, తృతీయ బహుమతి గా రూ. 1500 తో పాటు గోల్డ్ మెడల్స్ ,షీల్డ్ విజేతలకు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనంతుల నవీన్ కుమార్, స్థానిక ఎస్సై మొగుళ్ల శోభన్ బాబు చేతుల మీదుగా ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ... క్రీడలు శరీర దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరకంగా, దృఢంగా పెంపొందిస్తాయని అన్నారు. డ్రగ్స్ ,మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలతో పాటు, క్రమశిక్షణతో కూడినవిద్యనభ్యసించాలన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీలో ప్రతి ఒక్కరు గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గరిడేపల్లి,ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి ప్రధానోపాధ్యాయులు అమృతా రెడ్డి,ప్రస్తుత ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఛత్రు నాయక్,ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు,అంజనేయశర్మ, వెంకట్ రెడ్డి,ప్రభాకర్,వీరారెడ్డి తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తమను గుర్తించుకొని ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని, నేటికి ఈ విద్యార్థుల కలవడం 21 సంవత్సరం పూర్తి అయిందని,ఈ రోజు ఆనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి ఒక్కొక్కరు మాట్లాడుతూ అనాటి ఉపాధ్యాయులు విద్యాభ్యాసం చెప్పడం వలన వివిధ రంగాల్లో రాణించామని,వాళ్లకి జీవితాంతం రుణపడి ఉంటామని,కార్యక్రమానికి పిలిచిన వెంటనే వచ్చినందుకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం విందును ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆరగించి ఆనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 60 మంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర సందర్శన

**కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన గురుకుల బాలికలు...**



**నడిగూడెం ,ఫిబ్రవరి 9 ,ప్రజా జ్యోతి:** ప్రధానమంత్రి శ్రీ పథకంలో భాగంగా నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు ఆదివారం క్షేత్ర సందర్శన నిర్వహించారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. మల్బరీ ఆకుల తయారీ, వరి సాగు, కూరగాయల, పండ్ల తోటల సాగు, వర్మీ కంపోస్టు ఎరువు తయారీ, చేపల పెంపకం తదితర అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారు. సీనియర్ ఫ్యాకల్టీ, శాస్త్రవేత్త బి. సౌమ్య విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రంలో సాగు చేస్తున్న పంటలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు శాస్త్రవేత్త సౌమ్య అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థుల విద్యానాన్ని పరిశీలించారు. కృషివిజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు సాగు చేస్తున్న పంటలపై అవగాహన పెంపొందించుకున్నారు. క్షేత్ర సందర్శన తమకు ఎంతో విజ్ఞానాన్ని ప్రసాదించిందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు రవికృష్ణ, రజిని, శైలజ, రాజ్యలక్ష్మి, భగీరథ, మంజుల, అనూష, కోటయ్య పాల్గొన్నారు.


## రత్నవరం,వల్లాపురంలలో విద్యుత్ సరఫరాలో రేపు అంతరాయం



**నడిగూడెం, ఫిబ్రవరి 9 ,ప్రజా జ్యోతి:** మండలంలోని రత్నవరం, వల్లాపురం గ్రామాలలో రేపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి %ఖ% సైదయ్య ఆదివారం తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రత్నవరం ఫీడర్, సిరిపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి,వల్లాపురం ఫీడర్స్ 11కెవి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## లకుమారపు రత్నామాల జీవితం ఆదర్శం

### -మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ



**మునగాల ఫ్రిబవరి 09 (ప్రజా జ్యోతి): –** మునగాల పరగణ సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు లకూమారపు రత్నామాల జీవితం నేటి తరానికి ఆదర్శం అని మునగాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు . మండల కేంద్రంలో వాసవి భవన్ లో రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు అధ్యక్షతన స్వర్గీయ లకుమారపు రత్నామాల ప్రథమ వర్ధంతి సభ ఏర్పాటు చేయడం జరిగింది. సమాజంలో ఆమె చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మునగాల మాజీ సర్పంచ్ లకుమారపు రామయ్య ఆశయాలకు అనుగుణంగా భర్త వరప్రసాద్ సహకారంతో గ్రామంలో అనేకమంది పేద ప్రజలకు సాయం చేసిన గొప్ప సేవకురాల ని అన్నారు. అదేవిధంగా ప్రజానాట్యమండలి కళాకారులతో రత్నమాల శృతి గీతాలు ఆలపించడంతో పలువురు కంటతడి పెట్టారు. ప్రత్యేకంగా కామ్రేడ్ బుర్రి శ్రీరాములు తన పాటలతో సమాజంలో జరుగుతున్న సంఘటనలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో, కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,కళాకారులు కుడుముల ఏడుకొండలు, రాంబాబు,సాయి, కళ్యాణ్, రత్నమాల కుటుంబ సభ్యులు, బంధువు, మిత్రులు, ప్రజలు, యువకులు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**గరిడేపల్లి,ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):** ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఆగ్రహారం గ్రామంలో ఆర్ఎంపి కిరణ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల శ్రీ గంగోత్రి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. మ హేష్ మాట్లాడుతూ బీపీ షుగర్ థైరాయిడ్ ఉన్న వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అవసరమైన వారికి బిపి షుగర్ టెస్ట్ చేసి, మందులు ఉచితంగా ఇచ్చారు కార్యక్రమం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ మ హేష్,ఉమ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,పద్మ,వేణు, చందు, సైదులు,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి షేషులు శ్రీ ముత్తవరపు లక్ష్మమ్మ సుబ్బారావు గారి జ్ఞాపకార్థంగా నిర్వహించిన మెడికల్ క్యాంపు



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి)** ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీ జాస్తి సుబ్బారావు ముఖ్యఅతిథిగా ఇట్టి కార్యక్రమానికి విచ్చేశారు నల్లూరి రవి మరియు మీగడ లింగయ్య డాక్టర్ శ్రీ జాస్తి సుబ్బారావు గారిని శాలువాతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ముత్తవరపు లక్ష్మమ్మ సుబ్బారావుల జ్ఞాపకార్థం వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

**<u>ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి</u>**

**<u>కాపుగల్లు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాండురంగారావు మిత్రమండలి చేస్తున్న కృషి అభినందనీయం</u>**

**<u>గ్రామీణ పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయం</u>**

**<u>కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు</u>**





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి):** ముత్తవరపు లక్ష్మమ్మ, సుబ్బారావుల జ్ఞాపకార్థం ముత్తవరపు పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో కాపుగల్లు గ్రామ ప్రజలందరికీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో హైదరాబాద్ కు చెందిన శ్యామ్ హాస్పిటల్ వైద్య బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యుల సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రమండలి ఆధ్వర్యంలో పాండురంగారావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని రాజకీయాల కంటే తనకు ప్రజాసేవ అంటేనే ఇష్టమని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా పాండురంగారావు చూపుతున్న ఔదార్యం మరువ లేనిదని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ముత్తవరపు పాండురంగారావు, లక్ష్మీ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, గుండె, కంటి, ఆర్థోపెడిక్ ,ఈఎన్టి, ఇసిజీతో సహా పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావు, ఇఎన్టి ప్రసాద్, డాక్టర్ శ్యామ్, నవీన్, శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మేకల వెంకట్రావు,బొల్లు రాంబాబు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్తవరపు రామారావు, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, బాలబోయిన వీరయ్య, వల్లూరి రవి, లక్ష్మయ్య, మిగడ లింగయ్య, వెంకటేశ్వర్లు, అనబత్తుల సుబ్బారావు, నంబూరు ప్రవీణ్, అప్పారావు, బాడిషా నరసింహారావు, కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా రైతులు వ్యాపారాలు చేసుకోవచ్చు:మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతిమ్మ సుధీర్

**<u>సంతను పరిశీలించిన నూతన చైర్ పర్సన్,వైస్ చైర్మన్, డైరెక్టర్లు</u>**

**<u>సంతలో సమస్యలను రైతుల నుండి అడిగి తెలుసుకుంటున్న చైర్ పర్సన్</u>**

**<u>సంతకు పూర్వ వైభవం రావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి</u>**






**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి):** కోదాడ వ్యవసాయ మార్కెట్ లో రైతులు,వ్యాపారస్తులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను వైస్ చైర్మన్ బషీర్,డైరెక్టర్లతో కలిసి పరిశించి రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డ్ లో తాగునీరు తోపాటు పశువులకు,వ్యాపారస్తుల కు,రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మార్కెట్ లో సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం చిలుకూరులో గల గోడంకు దారి లేదని రైతులు తెలపగా వెళ్లి పరిశీలించమని అన్నారు.రైతులు వాహనాలలో ఆవులను,గేదెలను తీసుకువెళ్తున్నప్పుడు పోలీసు వారు ఆపి ఇబ్బంది పెడుతున్నారని,కొంతమంది బజరంగ్దళ్ వాళ్ళమని చెప్పి ఇబ్బంది పెడుతున్నారని చైర్ పర్సన్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్,డైరెక్టర్లు వెంకటరెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీను,వీర బాబు,సూర్యం,దైవమ ని,వేణు,కోటయ్య,అమర్ సింగ్,శ్రీను, సెక్రటరీ రాహుల్ మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు తదితరులు ఉన్నారు.

# విజ్ఞానం పంచే గురువుకు....'జ్ఞాన సరోవర ' ఆధ్యాత్మిక పురస్కారం...!

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 09,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ కు ఆదివారం పట్టణంలోని జ్ఞాన సూర్యభవన్ నందు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మౌంట్ అబూ రాజస్థాన్ వారు' జ్ఞాన సరోవర' పురస్కారాన్నిచ్చి గౌరవించారు. ఈ పురస్కారాన్ని బ్రహ్మ కుమారి శకుంతల, పార్వతీ, బ్రహ్మ కుమార్ పరమేష్, శంకర్ లచే అందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శకుంతల మాట్లాడుతూ కృష్ణ కాంత్ నాయక్ భవిష్యత్తులో విద్యారంగంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు విజయ, భవానీ తదితరులు పాల్గొన్నారు.



# యువత కొత్త ఆలోచనలు చేయాలి అద్భుతాలు సృష్టించాలి

## - యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్



**భువనగిరి,రూరల్ ఫిబ్రవరి 9(ప్రజాజ్యోతి)** శనివారం రాత్రి యాదగిరిగుట్ట మండలంలోని దాతర్ పల్లి గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ (వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ 5వ సమావేశం. జరిగింది దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో,అనే లక్ష్యంతో యువత కాలంతోపాటు ఆలోచనలు మారాలి అద్భుతాలు సృష్టించాలి ధైర్యంగా ముందుకు నడవాలి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. మీ ఆలోచన పంచుకునే ఇది ఒక వేదిక యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్,మాట్లాడుతూ డ్రగ్స్ ను అరికడదాం ఆరోగ్యంగా జీవిద్దాం అని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యుత్ శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ బత్తిని కృష్ణమాట్లాడుతూ యువతలో,తపన స్వశక్తి బలంగా ఉంటే విజయం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు, మల్లేశం సార్ జాయింట్, సెక్రెటరీ, యేంపాల కొండల్ రెడ్డి ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్ జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్ గౌడ్ శ్రవణ్ రెడ్డి సంపత్ కుమార్ గౌడ్ శ్రవణ్ కుమార్,మరియు గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

# హ్యాపీ మీడోస్ ల్యాబ్ ను ప్రారంభించిన ప్రముఖ రచయిత అంజలి గుప్త



**భువనగిరి,ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ లో ఇంటర్నేషనల్,మాంటిసోరి టి ఎల్ ఎం,ల్యాబ్ ని చాల,ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ విద్యావేత్త, మాంటిసోరి కర్రీకులం డిజైనర్ ఎన్నో పుస్తకాలు రాసిన రచయిత,ఎంతో మంది టీచర్స్ ని ట్రైన్ చేస్తున్న అంజలి,గుప్త చేతుల మీదిగా ఈ ప్రారంభోత్సవం జరిగింది. చిన్న పిల్లల కోసంఏర్పాటు, చేసిన చాలా సృజనాత్మక టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని చూసి వచ్చిన తల్లిదండ్రులు ఎంతో ఆశ్చర్యం, ఆనందం వెలిబుచ్చారు. ఇలాంటి విద్యావిధానాన్నిఇదే మొదటి సారి చూస్తు న్నామని,ఇలాంటి వాతావ రణంలో,మా పిల్లలు చదువుని అభ్యసిస్తున్నందుకు చాలా ఆనందిస్తున్నామని తెలిపారు. అలాగే అంజలి గుప్త మాట్లాడుతూ ఇలాంటి రూరల్ ప్రాంతాలలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లోవిద్యను అందిస్తున్న పాఠశాలల ఛైర్ పర్సన్ తీగల జయలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు. మాంటిసోరి టి ఎల్ ఎం ల్యాబ్ గురించి వివరించారు. 500 బుక్స్ ని స్కూల్ విద్యార్థుల కోసం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు,ఉపాధ్యా యులు,పాఠశాల చైర్మన్ తీగల జయలక్ష్మి అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి అకాడమిక్ డీన్ డా,వెంకట్ పాల్గొన్నారు.

# దేవలమ్మ నాగారంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## - స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ఎండి బాబా షరీఫ్
## - సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : వరకాంతం జంగారెడ్డిగూడెం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి ) :** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వరకాంతం జంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం దేవలమ్మ నాగారం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎండీ బాబా షరీఫ్,కానుగు శేఖర్, ఏజాస్, ఉడుగు వెంకటేష్ లు హాజరై మాట్లాడారు.. మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం దేవలమ్మ నాగారంలో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై అవగాహన కల్పిస్తూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం కృషి చేయాలన్నారు. అంతకు ముందు గ్రామం లో నెలకొన్న సమస్యలను నాయకులు, కార్యకర్తలను ఎండి బాబా షరీఫ్ అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలానికి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కంభంపాటి శంకర్

**దామరచర్ల, ఫిబ్రవరి 09, ( ప్రజాజ్యోతి ):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల మహాసభ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రనాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయీకరణకు కంకణం కట్టుకొని జాతీయ నూతన విద్యా విధానం ముసుగులో శాస్త్రీయ విద్యా విధానాన్ని పక్కనబెట్టి అశాస్త్రీయ విద్యా విధానంతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందన్నారు. బకాయిలో ఉన్న పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు పై చదువులకు పోవడానికి ఆటంకం సృష్టిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు మెనూ పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీకాంత్, వీరన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్,న్యూమాన్, అఖిల్, బన్నీ,కిరణ్, సంపత్ కుమార్, మణి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

## - ఘనంగా నాగారం ప్రీమియర్ లీగ్ -2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
## - యువత క్రీడాలతోపాటు చదువులో రాణించాలి
## - బూడిద యుగేందర్ రెడ్డి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి ) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని దేవలమ్మ నాగారం మాజీ సర్పంచ్ కుమారుడు బూడిద యుగేందర్ రెడ్డి అన్నారు. శనివారం దేవలమ్మ నాగారంలో ఎన్.పి.ఎల్ – 2 క్రికెట్ టోర్నమెంటును బూడిద దేవేందర్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బూడిద దేవేందర్ రెడ్డి, బూడిద యుగేందర్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి లు మాట్లాడుతూ... పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు స్నేహపూర్వకంగా ఉంటూ గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని సూచించారు. యువత క్రీడలతోపాటు చదువుల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్.పి.ఎల్ నిర్వాహకులు, క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి పరామర్శ



**తుంగతుర్తి, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి)** తుంగతుర్తి మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేపాక రామచంద్రు ను ఆదివారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పరామర్శించారు. రామచంద్రు తండ్రి పోలేపాక బిక్షం ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి బిక్షం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండ గాని మహేందర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, ఎల్సోజు నరేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్ రావు,కలకొట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అమరేందర్, దాసరి మల్లేష్,మధు, సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుని కృషి అభినందనీయం



**నాంపల్లి,ఫిబ్రవరి,09(ప్రజా జ్యోతి):** మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన బక్క దీవంత అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి ఆంగ్ల ఉపాధ్యాయుడిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల నివాసాలకు ఉదయం 5 గంటలకే వెళ్ళి నిద్ర లేపుతూ చదువుకునే విధంగా కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించాలని వారి భవిష్యత్తు కోసం చేస్తున్న కృషి అభినందనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు తెలిపారు.

## అలుగుబెల్లి అశోక్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని మాధవ ఏడవల్లి గ్రామానికి చెందిన అలుగు అలుగుబెల్లి అశోక్ రెడ్డి అనారోగ్య కారణంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సత్తిరెడ్డి, సామ విజయభాస్కర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా వీరమల్ల రమేష్ ఎన్నిక



**గరిడేపల్లి,ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు శాశ్వత గురుస్వామిగా వీరమల్ల రమేష్ గురుస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన చైర్మన్ అన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రాము,బొంత సైదిరెడ్డి,ఎడవెల్లి వెంకటరెడ్డి ,ఓరుగంటి వీరస్వామి,యడవల్లి శ్రీనివాసరెడ్డి,కర్నె లక్ష్మీనారాయణ,కడియం సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**నాంపల్లి,ఫిబ్రవరి,09(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 2011- 12 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా షీల్డ్ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు తిరుమణి శేఖర్, పచ్చిపాల నర్సిహ్మ,రవి, గాదపాక సైదులు, ఒంటెద్దు వెంకటరెడ్డి, కర్నె యాదయ్య, తిరుమణి మోహన్, ఏకుల రమేష్, విద్యార్థులు వెంకట్ రెడ్డి, రవి, శ్రీను,లక్ష్మీప్రసన్న, వసంత, అఫ్రీన్, వైష్ణవి, కృష్ణ, లక్ష్మణ్, ధనమ్మ, తదితరులున్నారు.

## మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక



**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాల మహానాడు మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొమ్ము మహేష్, ఉపాధ్యక్షుడిగా కామల్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బూరుగడ్డ థామస్, సహాయ కార్యదర్శిగా కళాతిరిపి గురుస్వామి, కోశాధికారిగా కొమ్ము మహేష్, మండల మహిళా అధ్యక్షురాలుగా నోసిన లావణ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాసరి నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలమానాడు నాయకులు గుజ్జా అంజి, పసుపులేటి మల్లికార్జున్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు..

# స్వేరోస్ పలకరింపు కార్యక్రమం

**- కడుపు చల్ల కార్యక్రమం**
**- కల్లు సారా మద్యంతో కాదు పండ్లు పండ్ల రసాలు చల్లతో పలకరింపు**





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** కోదాడ ఫిబ్రవరి 09:కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం బలుగూరి చిరంజీవి మృతి చెందిన సంఘటన తెలిసినదే. వారి కుటుంబాన్ని పరామర్శించడానికి స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో స్వేరోస్ పలకరింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ కుమార్, స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు వీరన్నలు పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం మానవ పరిణామ క్రమంలో జన్మించిన వాడు మరణించక తప్పదు మరణం సర్వసాధారణం అతి చిన్న వయసులో చిరంజీవి మరణం మనందరిని తీవ్ర మనోవేదనకు అంతులేని బాధను కలిగిస్తుంది. ఈ సందర్భంగా చిరంజీవి భార్య సంధ్య కి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని నా తరపున స్వేరోస్ నెట్వర్క్ తరపున వ్యక్తం చేస్తున్నానన్నారు. వాస్తవానికి ఇలాంటి కార్యక్రమం భారత దేశంలో కేవలం స్వేరో నెట్వర్క్ మాత్రమే చేపడుతుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సాధారణ జనజీవనంలో వారి ఆరోగ్యాలను నిలబెట్టుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నేను నమ్ముతున్నాననారు. ఒకరోజు ఒక చర్చలో డాక్టర్ ఆర్ఎస్పి దృష్టికి వచ్చిన సమస్యకు పరిష్కారం కార్యక్రమం. ఈ కార్యక్రమంలో చేపట్టడం కు స్ఫూర్తి అని అన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో ఒక కుటుంబ సభ్యుడు అకాల మరణం సంభవిస్తే బంధుమిత్రులు ఆ బాధ్యత కుటుంబం నేపథ్యంలో ఆ బాధిత కుటుంబ సభ్యులను మందు,కల్లు,సారతో వివిధ విధానాల ద్వారా మరచిపోవుటకు అందిస్తున్నారు ఈ క్రమంలో మద్యం తీసుకోవడం వలన మరొక సభ్యుని కోల్పోవాల్సి వచ్చింది ఈ విషయంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి తెలిసి ఎంతో మనోవేదనకు గురైనారు ఈ సందర్భంగా కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిన చందం గా తయారవుతుంది కాబట్టి ఈ సమస్యకు పరిష్కారమునకు జనాలలో సమాజంలో అవగాహన కల్పించి వారిని జాగృతం చేయవలసిన అవసరం ఉందని భావించారన్నారు. అదేవిధంగా డాక్టర్ ఆర్ఎస్పి ఇచ్చిన స్ఫూర్తితో స్వేరోస్ పలకరింపు కార్యక్రమంను కల్లు,మద్యం,సారతో కాకుండా పళ్ళు,పళ్ళరసాలు,చల్లతో అనే ట్యాగ్ లైన్ తో చేపడుతున్నామని అన్నారు. మనం చనిపోయిన వారిని తీసుకురాలేమో కానీ బాధలో ఉన్న బాధితుల ఆరోగ్య స్థితిగతులను ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనిషి మందుకు ఎలా బానిస అయినాడు అంటే పుట్టుక నుండి చావు దాకా ప్రతిక్రియకు మందు అలవాటుగా మారింది మందును మనిషి బాధలో సంతోషంలో ఒక తారక మంత్రంలా ఉపయోగిస్తున్నాడు కానీ ఆ మంత్రం తనమును కాటేస్తుందని విషయం మాత్రం మనిషి గుర్తించడం లేదన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పండ్లు చల్ల అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారమళ్ళ ప్రకాష్, స్వేరో రాష్ట్ర నాయకులు సదన్న,ఆరెకంటి మల్లన్న,స్వామి శ్రీనివాస్,సుభద్ర,శ్యామల,మచ్చ నరసయ్య,జగన్,ప్రకాే,దేవన్న,కిరణ్,ఉషన్న,సుంకరి రమేష్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వీరాస్వామి,నాగార్జున,రాకేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ఆర్ ఆర్ ఆర్ రోడ్డు మరమ్మతులు

**- పంచాయతి రాజ్ రోడ్డు గ్రామాల మధ్య నుంచి వెళ్లే 109 గ్రామాలను గుర్తించి**
**- సంబంధిత పోలీస్ అధికారులు రోడ్డు సేఫ్టీ వింగ్**
**- పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన**
**- బావిని పూడిపించి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు**
**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**










**నల్గొండ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్ ఆర్ ఆర్ కార్యక్రమం ప్రారంభించి. జాతీయ, రాష్ట్రీయ రహదారుల మరియు ఆర్ అండ్ బి పంచాయతి రాజ్ రోడ్డు గ్రామాల మధ్య నుంచి వెళ్లే 109 గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల ప్రజలు మరియు వాహనదారులు రోడ్డు దాటుతున్న క్రమంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు ఆర్ ఆర్ ఆర్ నూతన కార్యక్రమం ద్వారా సంబంధిత పోలీస్ అధికారులు,రోడ్డు సేఫ్టీ వింగ్ మరియు పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 41 బ్లాక్ స్పాట్ గుర్తించి ప్రమాదాల నివారణా చర్యలలో భాగంగా గతంలో నల్లగొండ నుంచి చౌటుప్పల్ వెళ్లే ఎం డి ఆర్ రోడ్డు కాంచనపల్లి గ్రామ శివారులో ఉన్న ఏ ఎం ఆర్ ప్రాజక్ట్ కాలువ బ్రిడ్జి పై ఇరువైపులా సేఫ్టీ గోడ లేనందున తరుచూ అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాన్ని జిల్లా ఎస్పి గుర్తించి సంబంధిత అధికారులుతో ప్రమాదాల నివారణకు ఇరువైపుల గోడ నిర్మించటం జరిగింది.

అలాగే మునుగోడు నుంచి నార్కట్పల్లి ఆర్ అండ్ బి రోడ్డులో గల సింగారం గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద బావిలో వాహనాలు పడి ప్రమాదాలు జరుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో బావిని పూడిపించి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే మాల్ నుంచి మల్లేపల్లి రాష్ట్రీయ రహదారి పై తొమ్మిది మూలమలుపుల వద్ద కంపచెట్ల ఉండడం వాహనదారులకు వల్ల కనిపించకపోవడం కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో తొలగించడం జరిగింది. అలాగే మల్లపల్లి నుంచి కొండబీమన పల్లి ఉన్న జాతీయ రహదారి పై మూల మలుపుల వద్ద ఉన్న కంపచెట్లు తొలగించి మరియు వేగా నియంత్రణ చర్యలు,చూచిక




పలకలు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఇంకా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఈ సందర్భంగా తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో వ్యవస్థ మొత్తం సర్వనాశనం

## కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలి?
## 60 లక్షల మందిని చంపేశారా.?
## పదవి విరమణ వయసు 64 కు పెంచితే ఎలా?
## బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే
## విద్యావ్యవస్థ అర్బన్ నక్సల్ చేతికి పోయింది
## పెన్ను ద్వారా రాజ్యాధికారం రావాలని మేము కోరుకుంటున్నాం
## కాంగ్రెస్ ప్రభుత్వం పెన్ను ద్వారానా, గన్ను ద్వారా నా పాలించేది చెప్పాలి
## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది మేమే
## కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలని సర్వ నాశనమయ్యాయని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజల కోసం, ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది తామేనని అలాంటప్పుడు కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎమ్మెల్సీ, పట్టా భద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. తమకోసం బలంగా పనిచేసే పార్టీ బిజెపినే అని ప్రజలు, మేధావులు విశ్వసిస్తున్నారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కరువయ్యారని, బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు. దేశంలో అధికార పార్టీలో అభ్యర్థులు కరువైంది కేవలం తెలంగాణ రాష్ట్రంలోనేనని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటేనని, అవినీతి ఆరోపణలు బయటపడిన వారిని జైలుకు పంపకుండా, కేసులు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు, బిఆర్ఎస్ మద్దతిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగు భృతి నేటికి రూ. 56 వేలు పెండింగ్ లో ఉందన్నారు. 20వేల ఉద్యోగాలను భర్తీ చేసి 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హామీలన్నింటినీ తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీని గల్ల పట్టుకుని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో ప్రైవేట్ యాజమాన్యాలు ఆగ్రహంతో ఉన్నాయని నేటికీ 7 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించలేదని, గత 22 నెలల నుండి పిఆర్సి కమిటీ నిర్ణయని తీసుకోలేదని పేర్కొన్నారు. మేము కొట్లాడంగా 5 డిఏలకు ఒకటి ఇచ్చారని అన్నారు. 2023 నుండి నేటి వరకు పదవి విరమణ పొందిన వారు 8 వేల మంది ఉద్యోగులు ఉన్నారని వారికి సుమారు 20 వేల కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 59 నుండి 61 ఏళ్ల వరకు పదవి విరమణ వయసు పెంచారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 61 నుండి 64కు పెంచే ఆలోచన చేస్తుందని అలాంటప్పుడు యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఉద్యోగులు తమ సొంత జిపిఎఫ్ పైసలను కూడా వాడుకోలేని దౌర్భాగ్యపు పరిస్థితిలో రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో రెగ్యులర్ డిఇఓ, ఎంఈవో లు లేరని అసలు విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యా రంగానికి 50శాతం నిధులను బడ్జెట్ కేటాయిస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. చాక్ పీస్ లకు పైసలు లేవని, స్కావెంజర్లు లేరని అసలు అజమాయిష్ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అలాంటప్పుడు మేధావి వర్గం కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యోగులు, నిరుద్యోగుల కోసం కొట్లాడింది బిజెపి నేనని 317 జీవో వల్ల ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన చెందారు. కెసిఆర్ మూరు?డు 317 జీవో తెస్తే ఏ ఉపాధ్యాయ సంఘం లీడర్లు ఆ విషయంపై గొంతే ఎత్తలేదని మండిపడ్డారు. వారి తలలు వంచి కొట్లాడింది మేమేనని గుర్తు చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో మేధావి వర్గం వార్ వన్ సైడ్ అన్న విధంగా ఓటు బ్యాంకు గా మారి బిజెపిని గెలిపించిందని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంవత్సరం లోపల 10 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పిఎం రాజ్ గారి మేల పేరుతో 9.25 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని చెప్పారు. వీటిపై చర్చ జరుగుతున్న తరుణంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటై కుల గణన పేరుతో ప్రజలను పక్కదో పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ సకలజనుల సర్వే చేస్తే 51 శాతం బీసీలు ఉన్నారని, రేవంత్ సర్కారు చేస్తే బీసీల సంఖ్య 46 శాతానికి తగ్గిందని విమర్శించారు. 10 శాతం బీసీలను ముస్లింలలో కలిపారని అన్నారు. కుల గణన అనేది ఒట్టి బోగస్ అని ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో 3.34 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని చెబితే కాంగ్రెస్ ప్రభుత్వం 3.70 కోట్ల జనాభా ఉందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మేధావులు 4.30 కోట్ల మంది జనాభా ఉన్నట్లు పేర్కొంటున్నారని అన్నారు. అలాంటప్పుడు మిగతా 60 లక్షల మందిని చంపేశారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సంఘాలు ఏమయ్యాయి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో నాలుగు శాతం రిజర్వేషన్లను ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో 30 మంది హిందువులు గెలవాల్సిన స్థానలలో ముస్లింలు గెలిచారని పేర్కొన్నారు. మీరు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చి, 10 శాతం మంది బీసీలను ముస్లింలలో కలిపితే ఏ గ్రామంలో, ఏ మండలంలో, ఏ ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, మేయర్, ఇలా ఎవరు గెలవరని అన్నారు. అసలు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు హిందువులకు బతుకులు ఉన్నాయా అని మండిపడ్డారు. ఈ విషయాన్ని అగ్రవర్ణ మేధావులు కూడా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఓవైసీ గ్యాంగ్, రేవంత్ రెడ్డి గ్యాంగ్ ఒకటై ఇలాంటి నిర్ణయాలకు పాల్పడుతున్నారని బిసి మంత్రులు ఈ విషయాన్ని ఆలోచించాలి అన్నారు. ఇలా చేసుకుంటే పోతే ఉద్యోగాలు, రిజర్వేషన్లు అన్ని పోయి వ్యవస్థ సర్వనాశనం అవుతుందని అన్నారు. విద్యావ్యవస్థ మొత్తం అర్బన్ నక్సల్ చేతిలోకి వెళ్లిందని పేర్కొన్నారు. పెన్ను ద్వారా రాజ్యాధికారం రావాలని మేము కోరుకుంటున్నామని, రేవంత్ రెడ్డి సర్కార్ గన్ను ద్వారా పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. పెన్ను ద్వారా పాలిస్తారో, గన్ను ద్వారా పాలిస్తారో రేవంత్ రెడ్డి సర్కా చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి గన్ను ద్వారా పాలిస్తున్నారని అలాంటప్పుడు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మేధావులు, పట్టబద్రులు ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని, అన్ని సమస్యలపై అవగాహన ఉన్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆచారి, ప్రేమికరన్ రెడ్డి, పలువులు రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బండి సంజయ్ ముందు బిజెపి నాయకుల నిరసన...**

నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షునిగా వర్షిత్ రెడ్డి నియామకాన్ని పునః సమీక్షించాలని డిమాండ్ చేస్తూ బిజెపి శ్రేణులు ఆదివారం బిజెపి జిల్లా కార్యాశాలలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ముందు బిజెపి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అధ్యక్షుని నియామకం నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిందని ఆరోపించారు. 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయసు ఉండాలని, రెండుసార్లు క్రియాశీలక సభ్యత్వం ఉండాలని, కేంద్ర పార్టీ నిబంధనలు ఉన్న, నిబంధనలను తుంగలో తొక్కి ఏకపక్షంగా వర్షిత్ రెడ్డిని అధ్యక్షునిగా నియమించారని ఇది అందరికీ ఆమోదయోగ్యం కాదని అన్నారు. వర్షిత్ రెడ్డి నియామకం చెల్లదని ఆరోపించారు.



## తాటిచెట్టు పైనుంచి పడి దళిత గీత కార్మికుడి మృతి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 9, (ప్రజాజ్యోతి)** తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో తాటిచెట్టు పై నుంచి కింద పడి దళిత గీత కార్మికుడు మృతిచెందిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతకుంట్ల యాకయ్య (38) రోజులాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారి పడి అక్కడికక్కడే మృతిచెందాడు. యాకయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



## గంగుల ఆశీర్వాదం



**రామన్నపేట ఫిబ్రవరి 9. ప్రజా జ్యోతి** రామన్నపేట మండలం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన యువజన నాయకులు గర్దాస్ వేణు కుమారుని నామకరణ మహోత్సవ కార్యక్రమం తన స్వగృహం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వధించారు. వారి వెంట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నర్సయ్య, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద గోని వెంకటేశం, పున్న జగన్మోహన్, బత్తుల కృష్ణ, గోదాసు పృధ్వి,రామిని రమేష్, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్లకు కలిసిన మిత్రులు



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి పూర్తి చేసి 30 ఏళ్ల సందర్భంగా పాత మిత్రులందరికీ ఒక చోట కలిసి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు పాఠాలు చెప్పిన గురువులు విజయరావు, సత్యనారాయణరెడ్డి, పురుషోత్తమ రాజు, వేణు, సలీమా, వనమా నాగభూషణం లను ఘనంగా సన్మానించారు. పదవ తరగతి అనంతరం స్నేహితులంతా వివిధ రంగాలలో స్థిరపడిపోయారు. వారందరూ మళ్లీ పాఠశాలలో కలిసి తమ జ్ఞాపకాలను తలచుకొంటూ ఉపాధ్యాయుల తో , స్నేహితులతో ఒకరికొకరు మాట్లాడుకుంటూ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుంటూ రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.

## పేద విద్యార్థికి సైకిల్ , పదివేల ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ నేత

### గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామానికి చెందిన పేద విద్యార్థి భరత్ చంద్ర కు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్ ఆదివారం పదివేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు నూతనంగా సైకిల్ ని అందజేశారు. పేదరికంతో ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్న భరత్ చంద్ర ఇంటికి ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తలుపు తట్టే కార్యక్రమంలో కలిశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు నెలకు 5000 రూపాయల చొప్పున సహాయం అందజేస్తారని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్ ఆదివారం విద్యార్థి భరత్ చంద్ర ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. భరత్ చంద్ర కుటుంబాని కి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే పాఠశాలకు వెళ్లడానికి నూతన సైకిల్ ని కూడా అందించారు. ఈ కార్యక్రమంల లో మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్తల కిషన్, మాజీ ఉపసర్పంచ్ పాలెం వీరేశ్ గౌడ్, నాయకులు మురుదొడ్డి శ్రీనివాస్, సిరిపంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ శుభోదయ హౌజింగ్ కాలనీ ఫేస్ త్రీ ఘనంగా ప్రారంభోత్సవం

**30సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో సకల సదుపాయాలతో డి టి సి పి లే అవుట్ మేనేజింగ్ పార్ట్నర్ మహమ్మద్ బషీరుద్దీన్**







**నల్లగొండ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** నల్లగొండ పట్టణ సమీపంలోని మేళ్ల దుప్పలపల్లి రోడ్డులో గల రాయల్ శుభోదయ హౌజింగ్ కాలనీ ఫేస్ త్రీ నూతన వెంచర్ ఆదివారం 9వ తేదీన ఘనంగా ప్రారంభించారు. గత 30సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో విజయవంతంగా రాణిస్తున్న మహమ్మద్ బషీరుద్దీన్ సారధ్యంలో ఈ నూతన వెంచర్ని అత్యాధునిక హంగులతో సకల సదుపాయాలతో డి టి సి పి మరియు రేరా అప్రూవ్డ్ లే అవుట్ తో 100% వాస్తు కలిగిన రాయల్ శుభోదయ హౌసింగ్ కాలనీ పేస్ త్రి వెంచర్ గల ప్లాట్లను నలగొండ పట్టణ మరియు గ్రామీణ పరిసర ప్రాంత ప్రజలు వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని బుకింగ్ చేసుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పుట్టపాక పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా గజం హనుమంతు, గౌరవాధ్యక్షునిగా తిరందాసు దశరథ, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా గూడెల్లి బాలరాజు, సహాయ కార్యదర్శులుగా చెరుపల్లి అఖిల, రావిరాల మల్లేష్, కోశాధికారిగా ఐటిపాముల శంకర్, సభ్యులుగా గజం నరసింహ ,వంగర శ్రీనివాసరావు, కోడి శివరాములు, చిలుకూరి రమేష్, సామల యాదయ్య, వాసం మహేష్, కొలను శంకర్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, గుండు చంద్రకళ లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కా వెంకటేశ్వర్లు, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, జిల్లా ఉప అధ్యక్షురాలు గజం పుష్పలత పలువురు సంఘం నేతలు పాల్గొన్నారు.

## విశ్రాంతి గృహానికి శంకుస్థాపన



**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి )** శ్రీ సీతారామాంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులు, అర్చకుల సౌకర్యార్థం విశ్రాంతి గృహాని నిర్మిస్తున్నమని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త తెలిపారు. ఆదివారం దేవలమ్మ నాగారం లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ప్రాచీన దేవాలయం ఆవరణంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి విశ్రాంతి గృహానికి దాచేపల్లి మనోహర్ గుప్త శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొమ్మ రాములు, ప్రధాన కార్యదర్శి డబ్బికర్ ఈశ్వర్, కోశాధికారి దోనూరు వెంకట్ రామ్ రెడ్డి, సంస్కృతిక కార్యదర్శి బొమ్మ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే పనిలో బిజెపి ప్రభుత్వం

**రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదు**
**అన్ని విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలే**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఫైర్**
**ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు**
**కరపత్రం ఆవిష్కరణ**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యారంగానికి కాషాయ రంగును పులిమి కార్పొరేట్ శక్తులకు అప్పగించే పనిలో ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు ఈనెల 19, 20 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చించి, గత సంవత్సర కాలం పాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యార్థి ఉద్యమాలను నెమరు వేసుకుంటూ సాధించిన విజయాలు జరిగిన లోటు పాట్లను అధిగమించడం కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించుకోవడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. నల్గొండలో జరిగే జిల్లా మహాసభలకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు సుమారు 200 మంది ఈ మహాసభల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఇటీవల కాలంలో అనేక ఉద్యమాలు నిర్వహించిదని, ముఖ్యంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు మెస్ కాస్మోటీ ఛార్జీలు పెంచాలని, నల్లగోండ జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర లు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. వసతి గృహ విద్యార్థులకు సొంత భవనాలు కట్టించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరుగుతున్న ఫుడ్ పాయిజన్, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కై జిల్లా కలెక్టరేట్ లో విద్యార్థి మహాగర్జనలు, క్లాక్ టవర్ సెంటర్ లో దీక్షలతో ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వివరించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి విద్యారంగంలోకి మతోన్మాద కషాయికరణ భావజాలను తెప్పించడం కోసం విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ఎంతవరకు సరైనదో చెప్పాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు కావాలి కాంగ్రెస్ కావాలని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటాయి. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని, మండిపడ్డారు. విద్యారంగ సమస్యల సాధనకు ఎస్ఎఫ్ఐ సమరశీల రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కొంచెం కావ్య, నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్, నల్గొండ డివిజన్ ఉపాధ్యక్షులు కిరణ్, సాయి, స్పందన, సిరి, పావని,మున్నా, ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంత స్వర్ణ గిరి శ్రీ మహాలక్ష్మి దేవి ప్రథమ వార్షికోత్సవం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి ):** కక్కిరేణి గ్రామంలో మహాలక్ష్మి శ్రీమన్నారాయణ దేవాలయం ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ఉంద్రాలింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ సాగర్ రెడ్డి, నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, చిన్నతమ్ములగూడెం తాజా మాజీ సర్పంచ్ దాసరి రాజు, కంబాలపల్లి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తిరెడ్డి, వంగల శీను, కృష్ణారెడ్డి, వర్రె శ్రీను, ఆవుల సైదులు, వర్రె మల్లయ్య, దాసరి పుల్లయ్య, భగవంతు రెడ్డి, మల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహా సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**మఠంపల్లి ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి** మహా సిమెంట్ యాజమాన్యం మరియు సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఖమ్మం వారి సౌజన్యంతో మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ఉచిత మహా వైద్య శిబిరము నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరాన్ని సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ నాగేశ్వరావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగంలో ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా చౌటపల్లి గ్రామం నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని,పరిసర గ్రామాల్లో కూడా ముమ్మందు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య శిబిరానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు,గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు నందు న్యూరో,జనరల్ మెడిసిన్,ఎముకలు కీళ్ల మరియు చిన్నపిల్లల డాక్టర్లు పాల్గొని సుమారు 850 మందికి ఉచితంగా వైద్యాన్ని అందించి మందులు అందజేశారు. ఈ క్యాంపు నందు డాక్టర్ చైతన్య,డాక్టర్ సీతారామ్,డాక్టర్ అనిల్ రెడ్డి,డాక్టర్ రాకేష్,డాక్టర్ భార్గవి మరియు సంస్థ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి కిరణ్ పాల్గొన్నారు .కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండియన్ బ్యూరో మైన్స్ చేపట్టిన టి.బి హారేగా– దేశ్ జీతేగా కార్యక్రమంలో భాగంగా టి.బి(క్షయ వ్యాధి ) పై అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రతి సంవత్సరము ఉచితంగా క్యాంప్ నిర్వహిస్తున్న మై హోమ్ యాజమాన్యం వారికి గ్రామ ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు వెంకట నారాయణ,కృష్ణ వేణి నరేష్, సింగారాపు సైదులు,రాంరెడ్డి, లింగయ్య,గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు పరిశ్రమ మైన్స్ ఏజియం. నరేష్,ఏజియం శ్రీనివాస్ రావు, హెల్త్ ఆఫీసర్ శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పున్నం రాజు 37వ వర్ధంతి వేడుకలు

**మఠంపల్లి ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంలోని యాతవాకిల్ల గ్రామంలో అమరవీరుడు కామ్రేడ్ కోలాహలం పున్నం రాజు 37వ వర్ధంతి వేడుకలు పున్నం రాజు స్తూపం వద్ద సిపిఎం పార్టీ నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానుల మధ్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్,పల్లె వెంకటరెడ్డి,వట్టెపు సైదులు,సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్,మాజీ సర్పంచులు కోలాహలం విశాలాంధ్ర,కోలాహలం కృష్ణంరాజు,కోలాహలం పద్మ, కోలాహలం లక్ష్మీ నరసింహ రాజు,కుటుంబ సభ్యులు,మండల కమిటీ సభ్యుడు హర్యానాయక్, కార్యదర్శి ఎస్కే సైదా,నజీర్ గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.



## చౌటపల్లి లో ఘనంగా ప్రారంభమైన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



**మఠంపల్లి ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆదివారం వేదపండితుల మంత్రోవత్సవాల మధ్య ప్రారంభం అయ్యాయి. విశ్వాక్షేనపూజ,పుణ్యహావా చనం,అఖండ దీపారాధన, దీక్షావస్ర ములు, ధ్వజారో హణం,విష్ణు సహస్ర నామపారాయణం,నిత్య హెూమం బలిహరణ,మంత్ర పుష్పం ,తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయచైర్మెన్ సింగారపు సైదులు,కార్యని ర్వాహణాధికారి నాగేళ్ల శంభిరెడ్డి,కమిటీ సభ్యులు కంచాల వీరా రెడ్డి,ఉబ్బ పెల్లి సైదులు,పుట్టపాకల మల్లేశ్వరి, ఐతేగాని శివయ్య,భక్తులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా మల్లికార్జున స్వామి కళ్యాణం



**రామన్నపేట,ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శ్రీ బ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం వార్షికోత్సవంలో భాగ ంగా ఆదివారం స్వామివారి దివ్య కళ్యాణంను కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగమణి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎదుర్కోల కార్యక్రమం అనంతరం యాగ్నిక బ్రహ్మ నాగార్జున ఆచార్యుల అర్చకత్వంలో కళ్యాణ ఘట్టాలను శాస్రోతంగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణమునకు ముందు ఆలయంలో హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. ఏబీఆర్ నాగమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి, రాపోలు నరసింహ, బడుగు రమేష్, అప్పం రామేశ్వరం,రాపోలు రమేష్, బల్గూరి అంజయ్య, సూదిని చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఆలుగడ్డలు నిల్వ ఉండాలంటే...



ఆలుగడ్డలను గాలి తగిలేలా ఉంచాలి. నేరుగా సూర్యకాంతి పడకుండా చూసుకోవాలి. ఎండ తగిలితే ఆకుపచ్చ రంగులోకి మారి చేదుగా అవుతాయి. చీకటి ప్రదేశాల్లో ఉంచితే ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

తేమ తగిలితే ఆలుగడ్డలు తొందరగా పాడవుతాయి. వీటిని ఫ్రిజ్‌లో కూడా పెట్టకూడదు. చల్లదనం వల్ల వాటిలోని పిండిపదార్థం చక్కెరగా మారుతుంది. దీంతో అవి సహజ రుచిని కోల్పోతాయి. ఆలుగడ్డలను గోనె సంచులు, వెదురు బుట్టలు, కాగితం సంచుల్లో గాలి ఆడేలా నిల్వ చేయడం మంచిది. అలాకాకుండా ప్లాస్టిక్ కవర్లలో మూసి ఉంచితే మొలకలు వచ్చి తొందరగా పాడవుతాయి. ఆలుగడ్డలను టమాటాలు, నిమ్మకాయలు, ఉల్లిపాయలు, అరటిపండ్లతో కలిపి ఉంచకూడదు. వీటి నుంచి వెలువడే ఎథిలీన్ వాయువు వల్ల ఆలుగడ్డలపై పసుపు రంగు మొలకలు వచ్చేస్తాయి. ఇలా మొలకెత్తినవాటిలో శరీరానికి హాని కలిగించే గ్లైకోఆల్కలైట్ తయారవుతుంది. ఆలుగడ్డలను కొనేటప్పుడు గట్టిగా ఉన్నవాటినే తీసుకోవాలి. ఏమాత్రం మెత్తగా ఉన్నా అవి త్వరగా కుళ్లిపోతాయి.

కొంతమంది ఆలుగడ్డలను కొన్నతరవాత వాటిపై మట్టి ఉందని నీళ్లలో నానబెట్టి కడిగేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల ఆలుగడ్డలు ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. వాటికి నీళ్లు తగలకుండా ఉంటే చాలా రోజులు తాజాగా ఉంటాయి.

## క్రీడాకారులను అభినందించిన

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- సర్వేల్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి 92 వ వార్షికోత్సవ జాతర**

**- జాతర సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, డాన్సుల పోటీలు**






**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 09, (ప్రజాజ్యోతి) :** క్రీడాకారులను, కళాకారులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం 92వ వార్షికోత్సవ జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా కబడ్డీ వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఆదివారం రాత్రి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన అల్లం దేవి చెరువు గ్రామం క్రీడాకారులకు, ద్వితీయ బహుమతి పొందిన సంస్థాన్ నారాయణపురం గ్రామ క్రీడాకారులను అభినందించారు. వారికి బహుమతులను అందజేసి క్రీడలలో మరింత నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. జాతర సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు నాటక పోటీలు డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి, మాజీ



జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి, నాయకులు నారాబోయిన రవి, వెనుముల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజం హితం కోరే వారు బ్రాహ్మణులు ఐక్యంగా పని చేయాలి

**- బాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు చకిలం రాజేశ్వర రావు**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** బ్రాహ్మణులు ఎపుడైనా సమాజహితం కోరుకుంటారని,అందుకనే సర్వేజనాఃస్సుఖినోభవన్తు అని బ్నాహ్మణులు మాత్రమే అంటారని సూర్యాపేట బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షుడు చకిలం రాజేశ్వర రావు అన్నారు. బ్రాహ్మణ కళ్యాణ మండపం లో పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగం ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా విచ్చేసి,విశ్వావసు నామ తెలుగు సంవత్సర పంచాంగం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని,చిన్న చిన్న బేధాప్రాయాలు ఉంటే అవన్నీ మరిచి పోయి ఐక్యత కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. సమాజానికి దిశానిర్దేశం చేసే బ్రాహ్మణులు తమ గౌరవం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని,నియమ నిష్టలతో మెలిగినపుడే అది సాధ్యమవుతుందని ఆయన సూచించారు. పంచాగం అనుసరించి ముహుర్తాలు పెట్టాలని,తద్వారా యజమానుల విశ్వాసం చూరగొనాలని ఆయన అన్నారు. పురోహిత సంఘం ఆదిపత్యం కోసం కాకుండా సేవాభావం తో పనిచేయాలని అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని చకిలం అన్నారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి బ్రాహ్మణ కళ్యాణ మండపం అభివృద్ధి కి,విప్ర సేవా సమితి భవనం పూర్తి చేయడం,అపర శాల నిర్మాణానికి నిధులు కేటాయింపు జేయడం,వివేకానంద విదేశీ విద్యా పథకం కొనసాగింపునకు నిధులు రాబట్టడానికి శాయశక్తులా కృషి చేస్తానని,బ్రాహ్మణుల అభివృద్ధి కి పాటుపడతానని తెలియజేశారు. ఎవరికి ఎటువంటి సమస్యలున్నా తెలియ చెబితే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తానని చకిలం రాజేశ్వర రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకు డా. ఆదుర్తి రమేష్ చంద్ర,కట్టెకోల పూర్ణచందర్ రావు,యల్లంభట్ల కృష్ణ మూర్తి,టేకులపల్లి శ్రీనివాస రావు,మంత్రమూర్తి శంకర మూర్తి,శ్రీరామకవచం నాగయ్య శాస్త్రి,బంధకవి కృష్ణ మోహన్,యల్లంభట్ల రమేష్ శర్మ, పులి హరి ప్రసాద్ శర్మ, మంత్రమూర్తి లక్ష్మణ శర్మ తేరాల కిషోర్ శర్మ,పల్లాపోలు వెంకటాచార్యులు,రామచంద్ర మూర్తి,అన్నావర్జుల నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణ పనులు పరిశీలన

**- కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కుంభం కృష్ణారెడ్డి**

**నాంపల్లి,ఫిబ్రవరి,09(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో దేవాలయాలను అభివృద్ధి పరచుటలో భాగంగా శివాలయం ఆవరణలో అనుసంధానంగా శ్రీ రాముల వారి దేవాలయ నిర్మాణపు పనులను పరిశీలించిన కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కుంభం కృష్ణారెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారని భక్తులతో చర్చించి అందుకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అంగడి బజారులో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వేణు గోపాల స్వామి దేవాలయంలో శ్రీ వేణు గోపాల స్వామి కళ్యాణోత్సవం రాత్రి జరుగు కార్యక్రమానికి భక్త జనులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్, కర్నాటి పరంధాములు, పంగ కొండయ్య, నాంపల్లి సత్తయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, గాలెంక గురుపాదం, కాంసెట్టి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

